## అలియాబాద్ పద్మశాలి సంఘం ఏకగ్రీవ తీర్మానం



కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పార్టీలకు అతీతంగా ఏకగ్రీవ తీర్మానం చేసిన అలియాబాద్ పద్మశాలి సంఘం సభ్యులు

శామీర్‌పేట, నవంబర్ 26 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటామని అలియాబాద్ పద్మశాలి సంఘం తీర్మానించింది. ఆదివారం గ్రామంలో సమావేశం నిర్వహించుకుని ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. మంత్రిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించారని కొనియాడారు. అలియాబాద్‌లో పద్మశాలి సంఘం ఆపద సమయంలో ఆదుకుని సంఘం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారని, మా ఓటు కారు గుర్తుకే వేస్తామని తీర్మానం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిట్టిమిల్ల గణేశ్‌నేత, ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జడ్పీటీసీ అనితలాలయ్య, ఎంపీటీసీ కోడూరి అశోక్, అలియాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పడిగె రవీందర్ నేత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మీ ఊరి బిడ్డను మరోసారి ఆశీర్వదించండి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 26 : కూకట్‌పల్లిలో పుట్టి పెరిగి.. ప్రజల ఆశీర్వాదంతో పదేండ్లుగా ఎమ్మెల్యేగా సేవలందించానని.. కూకట్‌పల్లిని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి మీరుణం తీర్చుకున్నానని మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే కూకట్‌పల్లిని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి డివిజన్‌లోని కాలనీలు, బస్తీలలో ప్రజా ఆశీర్వాద ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ లు పాల్గొన్నారు. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నేతలు వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు, ఎం.ఎస్.భాస్కర్‌రావు, తులసీరావు, దేశాల్ తదితరులున్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోకండి**

- కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి
- మేడ్చల్ మండలంలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



మేడ్చల్ డబిల్‌పూర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్/ఘట్‌కేసర్/శామీర్‌పేట, నవంబర్ 26: తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.. మరింత అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి, రాయిలాపూర్, శ్రీరంగవరం, డబిల్‌పూర్ గ్రామాల్లో ఆదివారం ర్యాలీ, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విజయనందరెడ్డి, మాజీ జడ్పీటీసీ శైలజా హరినాథ్, మాజీ ఎంపీపీ పద్మ జగన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్, సర్పంచ్‌లు గీత భాగ్యరెడ్డి, నర్మదా గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు అనూప శ్రీకాంత్‌రెడ్డి, ప్రకాశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

❖ ప్రచారంలో మంత్రి మల్లారెడ్డికి గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతంతో నీరాజనం పట్టారు. డబిల్‌పూర్‌లో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, సర్పంచ్ గీత భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఘజమాల సమర్పించారు. గ్రామాల్లో బోనాలు నిర్వహించి, మంత్రికి మహిళామనులు హారతులు ఇచ్చి తిలకం దిద్దారు. శ్రీరంగవరంలో జడ్పీటీసీ విజయానందరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మలు, పోతరాజులతో స్వాగతం పలికారు.

❖ గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో బీజేపీకి చెందిన నాయకులు, యువకులు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

❖ ఘట్‌కేసర్‌లో మాదిగల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ వర్గీకరణ సమస్యను పరిష్కరించే ఆలోచనలో ఉన్నారని తెలిపారు.

❖ తూంకుంట మున్సిపాలిటీకి చెందిన బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నూనెముంతల రవీందర్‌గౌడ్ పార్టీని వీడాడు. పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఆదివారం ఆయన మంత్రి నివాసంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

### మహిళా గర్జన ర్యాలీ

బోడుప్పల్, నవంబర్ 26 : మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేసింది సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రజా ఆశీర్వాదంతో 100 ఎమ్మెల్యే సీట్లు పక్కా సాధిస్తామని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 10వేల మంది మహిళలతో ఏర్పాటు చేసిన మహిళాగర్జన ర్యాలీకి ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి హాజరయ్యారు. మహిళా గర్జన ర్యాలీకి ప్రధాన రహదారులన్ని గులాబీమయమయ్యాయి. డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, స్థానిక కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్నగౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాలక్రిష్ణ, నాయకులు రవిగౌడ్, రాంచంద్రారెడ్డి, శేఖర్‌రెడ్డి, చక్రపాణిగౌడ్, బొమ్మక్ విశ్వనాథ్, బాలయ్య మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసేవే పరమావధిగా సేవలందిస్తా

**ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ**



నేతాజీనగర్‌లో మాజీ కార్పొరేటర్ సాయిబాబాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మంగళహారతులు ఇస్తున్న స్థానిక మహిళలు

శేరిలింగంపల్లి/కొండాపూర్, నవంబర్ 26 : ప్రజాసేవే పరమావధిగా సేవలందిస్తున్నానని, శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ గుల్మోహర్‌కాలనీ, నేతాజీనగర్, డాక్టర్స్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుల్మోహర్ కాలనీ, నేతాజీనగర్, డాక్టర్ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. మీరు వేసే ప్రతి ఒక్క ఓటుకు న్యాయం చేస్తానని, ఒక్కసారి మీరు నాకు ఓటేసి అవకాశమిస్తే ఐదేండ్లు మీ సేవకుడిగా అభివృద్ధికి బాటలు వేస్తానన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గణేశ్ ముదిరాజ్, మహిళా నాయకురాలు రాజేశ్వరమ్మతోపాటు వివిధ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

❖ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని అనేక పనులు ఇప్పటికే చేపట్టి అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రభుత్వవిప్, అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్‌లోని అపర్ణ జెనెత్ గెటెడ్ కమ్యూనిటీలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అపర్ణ జెనెత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

❖ మూడోసారి గాంధీని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని చందానగర్ డివిజన్‌లో పలు కాలనీలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపాయి. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్, కేవీఆర్ ఎన్‌క్లేవ్, సీబీఆర్ ఎస్టేట్స్ కాలనీల వాసులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ పాల్గొన్నారు.

❖ అభివృద్ధిని చూసి ఓటెయ్యాలంటూ చందానగర్ బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి మద్దతుగా ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో చందానగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## గాంధీకి మద్దతుగా మహిళల ద్విచక్ర వాహన ర్యాలీ



శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా ఆయన కుమార్తె ప్రణీత గాంధీ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద సంఖ్యలో మహిళలతో ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి, మంజులరెడ్డి సహా వందలాది మంది మహిళలతో ఇక్కడి విప్ నివాసం వద్ద నుంచి ప్రణీత వాహన ర్యాలీని ప్రారంభించారు. కాలనీలు, ప్రధాన రహదారుల మీదుగా బీహెచ్ఈఎల్ వరకు ర్యాలీని కొనసాగించారు. - మియాపూర్, నవంబర్ 26



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాచిగూడ మోతిమార్కెట్ సన్నీ అసోసియేషన్ సభ్యులు

## తెలంగాణ దేశంలోనే అగ్రగామి

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

కాచిగూడ, నవంబర్ 26 : తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామిగా నిలిపారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాచిగూడ డివిజన్ మోతిమార్కెట్‌కు చెందిన 210 మంది సన్నీ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కాలేరు వారిని సాదరంగా బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అందించిన ఇంటింటికి తాగునీరు, ఆసరా పింఛన్లు, దళితబంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ తదితర పథకాలతో ఇంటింటికీ లబ్ధి చేకూరిందన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వైపు చూస్తున్న ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారన్నారు. అభివృద్ధిని చూసి రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సన్నీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.అమర్‌నాథ్, ఎం.వంశీకృష్ణ, బిల్డర్ ప్రవీణ్, బండసూరి తదితరులు పాల్గొన్నారు.



**వ్యాస్‌కు మద్దతుగా ప్రచారం**

గన్‌ఫౌండ్రి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డిలతో కలిసి ప్రచారం చేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్